

నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి






మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

మంగళవారం 25 జూన్ 2024 పేజీలు 8


# పర్వత ప్రాంతాలను...

# టూరిజంగా అభివృద్ధి చేద్దాం

**రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : హుస్నాబాద్ పట్టణానికి దాదాపు 7కిలోమీటర్ల దూరంలో ఉమ్మాపూర్ గ్రామ పరిధిలో గల అత్యంత ఆహ్లాదకరంగా ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన ఎతైన పర్వత ప్రాంతాలను , గుట్టల మధ్య ఉన్న మహాసముద్రాల గండి చెరువును జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరితో కలిసి రాష్ట్ర రవాణా మరియు బి సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం రోజున క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఎతైన గుట్టలను కలుపుతూ మధ్యలో ఉన్న చెరువును మహా సముద్రాల నుండి బరంపూర్ చెరువు ఇతర చెరువులు ఒక్కచోట మధ్యలో పలు ఆలయాలు ఉన్నాయని ఈ ప్రకృతిని చూడడానికి చాలా మంది పర్యటకులు వస్తారని స్థానిక ప్రజాప్రతినిధులు మంత్రి దృష్టికి తీసుకురాగా ఈ ప్రాంతాన్నంతటిని పెద్ద పర్యటక క్షేత్రంగా చేయడం కోసం టూరిజం శాఖ వారితో సమావేశం నిర్వహించి ప్రణాళికలు బద్ధంగా డెవలప్ చెద్దాం అని అధికారులకు సూచించారు. ప్రకృతికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా నాచురల్ గా కొండల నుండి వచ్చే జాలూ ద్వారా నిండే చెరువును చూడడానికి వచ్చే పర్యటికులు వచ్చేందుకు రోడ్డు నిర్మాణం, అలాగే చెరువు నుండి నీరు వదిలే తుము మార్గం ,చెరువు నిండిన తర్వాత బయటకు నీరు బయటకు వెళ్ళే మత్తడి ప్రాంతాలను పరిశీలించారు. అక్కడి గ్రామస్తులతో బైలంపూర్ చెరువులో నీరు ఉండే హుస్నాబాద్ లొ నీరు పూల్ లేకపోతే నీల్ అని చమత్కరించారు. వానకాలం లో మాత్రమే కనిపించే ఆరిద్ర పూరుగును ఆపూరుపంగా చేతులో పెట్టుకుని చూస్తు మురిసిపోయారు.

అనంతరం ఉమ్మా పూర్, నాగారం గ్రామంలో గల వాహనాన్ని ఆపి వారి వద్దకు వెళ్ళి మాట్లాడారు. సమస్య ఏదైనా తన దృష్టికి తీసుకురావాలని హామీ ఇచ్చారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి అండగా ఉంటుందని తెలిపారు. పలు





గ్రామాల్లో మత్స్యకార సొసైటీ సంఘాలను చెపలు పట్టే విషయంలో గొడవలు జరుగుతున్నాయని మంత్రికి తెలుపగా జిల్లా మత్స శాఖాధికారి, రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్ అధికారులు కలిసి గ్రామంలో ఏలాంటి గొడవలు జరగకుండా సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్కు తెలిపారు.

# కాంగ్రెస్ నాయకులపై

# చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలి

- అవగాహన లేకనే హడావిడిలు...
- సొంత స్వలాభం కోసం నాటకాలు
- అర్ధరాత్రి సుడా ఆఫీసులో కాంగ్రెస్ నాయకులకు ఏం పని...
- సుడా ఆఫీస్ వ్యవహారమంతా ఆన్లైన్లోనే... వాస్తవాలు తెలుసుకోవాలి.....
- సూడా ఆఫీస్ తో బీఆర్ఎస్ పార్టీకి సంబంధం ఏంటి?



– బి ఆర్ ఎస్ నేతల పై లేని పోనీ అభియోగాలు, తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై కేసు నమోదు చేయాలి.

**సూడా వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టాలి.**

త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన బి ఆర్ ఎస్ యువజన విభాగం నేతలు.

వివరాలు 2లో

# సింగిల్ గుంట భూమి కూడా...

# ఆక్రమణకు గురికాకుండా చర్యలు

- ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలి.
- మున్సిపాలిటీలు, పంచాయతీలో వున్నా అన్ని చెరువు లను కబ్జా కు గురి కాకుండా కాపాడాలి .
- రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి.
- ప్రభుత్వ భూముల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి.
- ప్రభుత్వ భూములలో ఆక్రమించుకున్న వారికి నోటీసులు అందజేయాలన్నారు.
- ప్రభుత్వ భూముల లో బోర్డు లు ఏర్పాటుచేయాలి .
- అధికారుల పని తీరుపై అసహనం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; జిల్లాలోని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా రెవెన్యూ ,మున్సిపల్, పంచాయతీ రాజ్ ,ఇరిగేషన్ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవిన్యూ , నీటి పారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు ,మునిసిపల్ అధికారుల తో వివిధ పత్రికల్లో వచ్చిన వ్యతిరేక వార్తలపై సమిక్ష నిర్వహించారు. ఈ సంధర్బముగా జిల్లాలోని సంగారెడ్డి, పటాన్చెరు, జిన్నారం, సదాశివపేట , హత్నూర , కంది , కొండాపూర్ తదితర మండలాలలో చెరువు లు, కుంటలు ప్రభుత్వ ఇతర ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు . జిల్లాలో సింగిల్ గుంట భూమి కూడా ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఖాళీ స్థలాలను గుర్తించి వాటి చుట్టూ ఫెన్సింగ్ , బోర్డులు ఏర్పాటు చేయాలని , అధికారులను ఆదేశించారు. జిల్లాలోని చెరువులు కుంటలు ఎఫ్ టి ఎల్ పరిధిని అధికారులు సర్వే చేసి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. పటాన్చెరు, జిన్నారం, సంగారెడ్డి తదితర మండలాలలోని పెద్ద చెరువుల రికార్డులను వెంటనే సమర్పించాలని రెవెన్యూ ఇరిగేషన్ శాఖల అధికారులు ఆదేశించారు.అన్యాక్రాంతం అయిన ప్రభుత్వ భూముల పరిరక్షణకు రెవెన్యూ, మున్సిపల్ , ఇరిగేషన్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ భూములు పరిరక్షించాలి అన్నారు.

వివరాలు 2లో

# పర్వత ప్రాంతాలను...
# టూరిజంగా అభివృద్ధి చేద్దాం



మొదటిపేజీ తరువాయి...

మైనింగ్ అనుమతులకు రెవెన్యూ అధికారులు ఎన్వోసీ తప్పనిసరి అన్నారు. అనుమతి పొందిన మేరకే మైనింగ్ జరిగేలా అధికారులు పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తో టాస్క్ ఫోర్స్ టీమ్ లు సమన్వయంతో విధులు నిర్వహించాలని అన్నారు . ఇతర ప్రభుత్వ స్థలాలు గ్రామస్థాయిలో కాపాడాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులదేనన్నారు. ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురైతే పంచాయతీ కార్యదర్శులు రెవెన్యూ అధికారుల సహాయంతో నోటీసులు అందజేసి ఆక్రమణలు తొలగించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ భూముల లో బోర్డు లు ఏర్పాటుచేయాలన్నారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ , మాధురి , డి ఆర్ ఓ పద్మజారాణి , ఆర్ డి ఓ వసంత , నీటి పారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు , కుమారి , మునిసిపల్ అధికారులు , సంబంధిత మండలాల తహసీల్దారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులపై
## చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలి



మొదటిపేజీ తరువాయి...

సిద్ధిపేట ప్రతినిధి , మేజర్ న్యూస్ : కాంగ్రెస్ నాయకులకు సరైన అవగాహన లేకనే... వివిధ రకాలుగా హడావిడలు, అలజడలు సృష్టిస్తున్నారని సిద్దిపేట బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు రజనీకాంత్ రెడ్డి అన్నారు. సోమవారం రోజున ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. సిద్దిపేటలో కొందరు కాంగ్రెస్ నాయకులు సొంత స్వలాభం కోసం, అలజడులు సృష్టించుకుంటున్నారని సెటైర్లు వేశారు. సుడా ఆఫీసుకు సంబంధించిన అన్ని అప్లికేషన్ల తో పాటు అన్నీ వ్యవహారాలు ఆన్లైన్ల జరుగుతాయని, ఇవి కాంగ్రెస్ నాయకులు తెలుసుకోవాలని సూచించారు. సుడా వైస్ చైర్మన్... మున్సిపల్ కమిషనర్ ఆధీనంలో ఉంటుందని, అది కూడా తెలియకుండా, మాజీ సుడా చైర్మన్ హస్తం ఉంది అంటూ కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం వారి అవగాహన రాహిత్యమని విమర్శించారు. సుడా చైర్మన్ పదవి ముగిసి ఏడు నెలలు అవుతున్నప్పటికీ, ఇంకా చైర్మన్, బీఆర్ఎస్ అంటూ మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. సూడా వైస్ చైర్మన్ మున్సిపల్ కమిషనర్ అనుమతి తో సూడా సిబ్బంది చీరలు తరలిస్తున్నారు... దానికి బి ఆర్ ఎస్ నేతలకు ఎం సంబంధం... పాత ఫైల్స్ ఉన్నాయ్, ఫర్నిచర్ తరలిస్తున్నారు అని సూడా చైర్మన్, బి ఆర్ ఎస్ నేతలపై తప్పుడు ప్రచారం, లేని పోనీ అభియోగాలు చేస్తూ కాంగ్రెస్ నాయకులు కాలం గడుపుకుంటున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు ఇష్టం వచ్చినట్టు ఏది పడితే అది మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. అంతకుముందు సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో సుడా కార్యాలయంలో జరిగిన వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ యూత్ విభాగం ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు పెరిక బాబు, బెల్లంకొండ వెంకట్,సాయి ప్రేమ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ గుర్తింపు దిశగా మంజీర వన్య ప్రాణుల అభయారణ్య కేంద్రం

జీవవైవిధ్యం కలిగిన చిత్తడి నేలగా గుర్తింపు.
మంజీరా వన్యప్రాణుల అభయారణ్య కేంద్రం నీటిలో, భూమిలో నివసించే పశుపక్షాదులకు,జంతువులకు ఉత్తమమైన ప్రదేశం .
సంగారెడ్డి జిల్లాకు అరుదైన గౌరవం.
రాంసర్ ఒప్పందంలో భాగంగానే సంగారెడ్డి కి అంతర్జాతీయ గుర్తింపు కూడా వస్తుంది .
ప్రపంచవ్యాప్తంగా 80 ప్రదేశాలు మాత్రమే రాంసర్ ఒప్పంద అంతర్జాతీయ గుర్తింపు .
మంజీరా వన్యప్రాణుల అభయారణ్య కేంద్రంకు విశిష్టమైన, విభిన్న వాతావరణం, జీవవైద్యం వల్లనే రాంసర్ ఒప్పందంలో భాగంగా అంతర్జాతీయ గుర్తింపు.

## –జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; స్థానిక సంగారెడ్డి జిల్లాలో ఉన్న మంజీరా వన్యప్రాణుల అభయారణ్య.కేంద్రానికి అంతర్జాతీయ గుర్తింపు దిశగా ప్రయత్నాలు జరుగుతున్నావని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. సోమవారం స్థానిక సంగారెడ్డి జిల్లాలో ఉన్న మంజీర వన్యప్రాణుల కేంద్రమును శ్రీధర్ రావు, డి ఎఫ్ ఓ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఈ ఎఫ్ ఎస్– టి వాణీ ప్రసాద్ ఐఏఎస్, జాయింట్ సెక్రటరీ ప్రశాత్ జి ఐఏఎస్, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు , ఈ టి ఆర్ ఐ శాస్త్రవేత్తలు, పక్షుల పరిశీలకులు, మంజీర వైల్డ్ లైఫ్ శాంక్చురీని సందర్శించారు.మంజీరా నుండి సింగూర్



డ్యాం వరకు మంజీరా రివర్లో మొత్తం 20 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం ఉందని , ఈ నీటి ప్రదేశంలో తొమ్మిది ద్వీపాలు ఉన్నాయి, ఇవి పడవ ద్వారా తప్ప ,ఇతర మార్గాల ద్వారా చేరుకో లేమని తెలిపారు . అక్కడ పెద్ద జంతుజాలానికి నివాసంగా ఆప్రాంతం ఉందన్నారు . అభయారణ్యం సరిహద్దు నుండి 1000మీటర్ల వరకు ఎకోసెన్సిటివ్ జోన్ నోటిఫై చేయబడిందని అన్నారు , మంజీర వైల్డ్ లైఫ్ శాంక్చురీలో జీవవైవిధ్యం ఉండడం వల్ల రానీసర్ సైట్గా ప్రకటించే అవకాశాన్ని అంచనా వేయడం జరిగిందని జిల్లా అటవీ అధికారి శ్రీధర్ రావు , శ్రీరామరెడ్డి ఈ అభయారణ్యంలో లభ్యమయ్యే జంతుజాలం ??యొక్క వైవిధ్యాన్ని వివరించారు.ఈ అభయారణ్యంలో దాదాపు 303 రకాల పక్షులు తమ నివాసాలను కలిగి ఉన్నాయనీ, వాటిలో 117 కంటే ఎక్కువ జాతులు వలస వచ్చినవి. ఈ సరస్సులోని ప్రతి ఏవియన్ జంతుజాలం ??యొక్క వైవిధ్యం మరియు సంఖ్యలు భారతదేశంలోని ఇతర రామ్సర్ సైట్ల కంటే చాలా ఎక్కువ. జంతుజాలం ??కాకుండా 14 జాతుల ఉభయచరాలు, 57 జాతుల చేపలు, 32 రకాల సీతాకోకచిలుకలు, 25 అకశేరుకాలు, 25 అర్కినిడ్లు, 28 ఓడొనేట్స్ మరియు 31 సరీసృపాలు ఈ అభయారణ్యంలో నివసిస్తాయి, ఇది రాంసర్ కింద జాబితా చేయడానికి ఈ అభయారణ్యం ఖచ్చితంగా అర్హత పొందుతుందనీ పర్యటన బృందానికి కలెక్టర్ వివరించారు.రామ్సర్ కింద మంజీరా వన్యప్రాణుల సంరక్షణ కేంద్రాన్ని సిఫార్సు చేయడం పట్ల సందర్శకుల తాకిడి పెరిగి మంచి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# ప్రజావాణిలో వచ్చిన సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

## ఒకే సమస్య పై పలుమార్లు కలెక్టర్ కార్యాలయానికి వచ్చే ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చేపట్టాలి :: జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లుఅధికారులను ఆదేశించారు. సోమవారం మెదక్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 206 దరఖాస్తులను అదనపు కలెక్టర్ రెవిన్యూ స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖలకు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశించారు. శాఖల వారిగా పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.పెన్షన్-20, ఉద్యోగాల కొరకు,16 ధరణి-50, 2 బిహెచ్ కె-50, ఇతర సమస్యలు-70 మొత్తం-206 దరఖాస్తులుఈ ప్రజావాణి కార్యక్రమంలోజడ్పీ సీఈఓ ఎల్లయ్య,డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు,కలెక్టరేట్ ఏవో యూనస్,సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో తొలి అన్న క్యాంటీన్ ప్రారంభం

▶▶ మాదాపూర్‌లో ఏర్పాటు చేసిన జెనెక్స్ అమర్ ▶▶ తెలుగు రాష్ట్రాల్లో తేదేపా బలోపేతానికి కృషి చేస్తాం ▶▶ చంద్రబాబు స్ఫూర్తిగా సిబిఎన్ ఫోరమ్ కొనసాగుతుంది





హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మానస పుత్రిక అయిన అన్న క్యాంటీన్ తెలంగాణలోని హైదరాబాద్ లో ఏర్పాటైంది. సి.బి.యన్. ఫోరం ఫౌండర్, ప్రధాన కార్యదర్శి జెనెక్స్ సంస్థ అధినేత జెనెక్స్ అమర్ మాదాపూర్‌లోని 100 ఫీట్ ఎక్స్ రోడ్స్ లో ఈ క్యాంటీన్ ఏర్పాటు చేశారు. శనివారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో అన్న క్యాంటీన్‌ను జెనెక్స్ అమర్ పలువురు ప్రముకులతో కలిసి ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా ఏర్పడిన ఎన్డీయే ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతూ, అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జెనెక్స్ అమర్ మాట్లడారు. పేదల ఆకలి తీర్చాలని...ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లు నిరుపేదల ఆకలి తీర్చి రాష్ట్ర ప్రజల ఆదరణ పొందాయన్నారు. అయితే గత వైసిపి ప్రభుత్వం, తెలుగుదేశం పార్టీకి పేరొస్తుందనే కడుపు మంటతో పేదల కడుపు నింపే అన్న క్యాంటీన్లను మూసేసిందని ఆరోపించారు. చంద్రబాబు స్ఫూర్తితో తనకు జన్మనిచ్చిన తెలంగాణలో సైతం ఆకలిదప్పులతో ఏ ఒక్కరూ బాధపడకూడదనే బృహత్తర లక్ష్యంతో తాను తన వంతుగా అన్న క్యాంటీన్‌ను ఏర్పాటు చేశానన్నారు. జూలై మొదటి వారం నుండి క్యాంటిన్ కార్యకలాపాలు అందుబాటులోకి వస్తాయన్నారు.
తెలుగుదేశం అధినేత చంద్రబాబును అప్పటి వైకాపా ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేయడం తదనంతర పరిణామాల్లో భాగంగా గత నవంబరులో ఊపిరిపోసుకున్న సిబిఎన్ ఫోరమ్ ఇక ముందు కూడా పలు సేవా కార్యక్రమాలతో ముందుంటుందని ఫోరమ్ వ్యవస్థాపక జనరల్ సెక్రటరీ జెనెక్స్ అమర్ స్పష్టం చేశారు. పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయిన ఆంధ్రప్రదేశ్‌ను కాపాడాలంటే చంద్రబాబును తిరిగి ముఖ్యమంత్రి చేయడం తప్ప మరో మార్గం లేదని నిర్ణయించుకుని మరో చంద్రబాబు అభిమాని సుమిత అధ్యక్షురాలుగా, తాను వ్యవస్థాపక జనరల్ సెక్రటరీలుగా వ్యవహరిస్తూ ఓ స్వచ్ఛంద సంస్థగా సిబిఎన్ ఫోరమ్ కు రూపకల్పన చేశామన్నారు. అనంతరం ఆంధ్ర అసెంబ్లీ ఎన్నికలపై దృష్టి సారించామన్నారు. ఎన్నికల్లో వైకాపాకు పూర్తి పట్టున్న 36 రిజర్వ్‌డ్ నియోజకవర్గాల్లో గత ఎన్నికల్లో కేవలం ఒక్కటి మాత్రమే తేదేపా గెలువగా, తాము వాటినే ఎంచుకుని పట్టుదలగా పనిచేసి వాటిలో 32 నియోజకవర్గాల్లో తేదేపా గెలుపునకు దోహదం చేశామన్నారు. ఈ నేపథ్యంలో వారి విజయం పట్ల అభినందన పూర్వకంగా ఆ 32 నియోజకవర్గాల్లో విజేతలైన తెలుగు దేశం ఎమ్మెల్యేలను జులైలో విజయవాడలో ఒకే వేదిక మీద తాము సన్మానిస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణలో కూడా తెలుగుదేశం పార్టీ, ఎన్టీయార్, చంద్రబాబుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ఫోరమ్ ఆధ్వర్యంలో పూర్తిస్థాయిలో కృషి చేస్తామన్నారు అనంతరం అమర్ తోపాటు పలువురు అతిధులు కలిసి కేక్ చేశారు.



శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీష్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా ఆయన నివాసానికి కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ , కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు లు ఆయనకు పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్ష్మీసామ్రాజ్యంకు అభినందన



నార్త్అమెరికా లాస్ వేగాస్ లో నర్రాలక్ష్మీ సామ్రాజ్యం ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్ లో గోల్డ్ మెడల్ సాధించారు. ఆంధ్ర సీఎం నారాచంద్రబాబు నాయుడు అభినందించారు. మంత్రి నారా లోకేశ్,కేంద్రమంత్రి పి. చంద్రశేఖర్‌లను కూడా కలిసారు.

–ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్

## పౌరాణిక రంగస్థల పద్యాల పోటీలు

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : బాలలకు ,యువతీయువకులకు పౌరాణిక రంగస్థల పద్యాల పోటీలను చిమ్మపూడి ఫౌండేషన్ నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీరా మమూర్తి చిమ్మపూడి ఓ పత్రికా ప్రకటనలో తెలిపారు. 8,9, 10విద్యార్థులు –జీనియర్ కేటగిరి– ఇంటర్ డిగ్రీ, బీటెక్ ,ఎంబీఏ,ఎంసీఏ–సీనియర్ కేటగిరీల్లో పోటీలు ఉంటాయన్నారు.తెలంగాణలోని యువతీయువకులకు మాత్రమే ఈ పోటీ వర్తిస్తుందన్నారు.జూలై 2లోగా అభ్యర్థులు తమ వివరాలను పంపి ఉచితంగా ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. 97041 77270 నెంబర్‌కు మరిన్నివివరాలకై సంప్రదించాలని చిమ్మపూడి ఓ పత్రికాప్రకటనలో పేర్కొన్నారు.

## జానపదమ్..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :భారత్ వికాస్ పరిషత్ సౌజన్యంతో ,శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ యువ కళా వాహిని ఆధ్వర్యంలో జానపద ప్రదర్శన కార్యక్రమం భారత్ వికాస్ పరిషత్‌లో ఘనంగా జరిగింది.యువకళావాహిని అద్యక్షులు లంక లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కవి విశ్లేషకులు పి.ఎన్ మూర్తి ముఖ్య అతిధిగా విచేయగా ,ప్రముఖ కథక్ గురువు అంజుబాబు,ప్రముఖ కూచిపూడి కళా కారిణి డా.అనురాధ,సినీ నటి గాయత్రి భార్గవి లు అతిధులుగా విచ్చేసి కళా కారులను సత్కరించారు.

## శానిటేషన్ సమస్యకు ప్రత్యేక ప్రణాళిక

### కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్




కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలో నెలకొన్న శానిటేషన్ సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ తెలిపారు, సోమవారం డివిజన్ పరిధిలోని భూపేష్ గుప్తా నగర్, విరాట్ నగర్ ,వెంకట్ సాయి కాలని ,డి ఆర్ డి ఎల్ రోడ్ లో శానిటైజేషన్ డిఈ వెంకటేశ్వర్లతో కలిసి కార్పొరేటర్ సుజాత నాయక్ పర్యటించి పలు సమస్యలపై చర్చించారు .ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆటోను ఉపయోగించుకోవాలని చెత్తను రోడ్లపై పడ వేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి శానిటైజేషన్ సిబ్బంది నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : కార్పొరేటర్ సతీష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ గౌతమ్ నగర్ కమ్యూనిటీ హాల్లో బోయిన్పల్లి కి చెందిన శ్రీ రాఘవేంద్ర హాస్పిటల్ బోయిన్పల్లి వారి సౌజన్యం లో హెల్త్ క్యాంప్ ని కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి డివిజన్లోని ప్రతి బస్తీలో వారం పది రోజులకు ఒకసారి ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన బిపి షుగర్ థైరాయిడ్ కంటి సమస్యలని చెక్ చేయించి మరొక అవసరమైతే రుచికిత కూడా చేపించే ఏర్పాట్లు చేయించడం జరుగుతుందని అన్నారు. కాబట్టి ప్రజలు దీని సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ ప్రజలను కోరారు
ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర హాస్పిటల్ ప్రతినిధి సునీల్, శశి, బాగయ్య, సురేందర్ నాయుడు, సలావుద్దీన్, బాలమణి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లో జిహెచ్ఎంసి వార్డ్ ఆఫీసులో కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా వచ్చే వర్షాకాలం లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి చర్చించారు. అదేవిధంగా మంజూరైన రోడ్లు సివరేజ్ లైన్స్ వీలైనంత త్వరలో కాంట్రాక్టర్లతో మాట్లాడి పూర్తి చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లో వార్డ్ ఆఫీసర్ వాహిద్ అలీ, ఏఈ ఆశ , హెచ్ ఎం డబ్ల్యు ఎస్ మేనేజర్ ప్రియాంక, సి ఓ సుజాత, ఎస్ఆర్పి వినాయకాంత్, హార్టికల్చర్ సూపర్వైజర్ దివ్య , వర్క్ ఇన్స్పెక్టర్ గురువారెడ్డి, ఎంటమాలజీ సూపర్వైజర్ నరేష్, జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ లైన్మెన్ భద్రయ్య పాల్గొన్నారు.

## విద్యుత్ నగర్ కాలనీలో బస్తీ దర్శన్ కార్యక్రమం చేపట్టిన కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి



రామచంద్రాపురం మేజర్ న్యూస్ : బస్తి దర్శన్ లో భాగంగా ఎల్.ఐ.జి కాలనీ మరియు విద్యుత్ నగర్ కాలనీ లో జలమండలి మరియు బల్దియా ఇంజనీరింగ్ శాఖ అధికారులతో కలిసి పర్యటించిన కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డిగారు.ఎల్.ఐ.జి కాలనీ లో ఇప్పటికే మంజూరైన సి.సి రోడ్లు ఎలక్షన్ కోడ్ వలన అలస్యమైనందున సుమారు 51 లక్షల తో సి.సి రోడ్ల పనులను ప్రారంభించారు.అలాగే రోడ్డు వేసేటప్పుడు నీటి పైప్లైన్ మరియు డ్రైనేజీ మాన్హోల్స్ నష్టం కాకుండా చూడాలని,స్లోప్స్ చెక్ చేసుకోనీ ప్రజలకు అందుబాటులో కి తేవాలని ఆదేశించారు.అనంతరం విద్యుతనగర్ కాలనీ లో కొత్త గా తెల్లాపూర్



మున్సిపాలిటీ వారు వేస్తున్న డ్రైనేజీ లైన్ తో అన్నమయ్య ఎన్క్లేవ్ కాలనీ దగ్గర ఓపెన్ సెవరేజ్ సమస్య ఏర్పడుతుంది అని కాలనీ సొసైటీ సభ్యులు తెలిపారు.దీనికి శాశ్వత పరిష్కారం చూపడం జరుగుతుంది అని కార్పొరేటర్ గారు అన్నారు.అతి త్వరలో తెల్లపుర్ మున్సిపల్ చైర్మన్ లలిత సోమిరెడ్డి,కమిషనర్,వారి ఇంజనీరింగ్ విభాగం మరియు జి.ఎచ్.ఎం.సి,జలమండలి అధికారుల సమన్వయంతో సందర్శించడం జరుగుతుంది అని అన్నారు.బస్తి దర్శన్ లో తమ దృష్టి కి వచ్చిన సమస్యలను నోట్ చేసుకొని పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమనికి ఇంజినీరింగ్ అధికారులు ఏ. ఈ చంద్రశేఖర్,వర్క్ ఇన్స్పెక్టర్ అక్రం,జలమండలి ఏ.ఈ జనార్దన్,ఎల్.ఐ జీ కాలనీ అధ్యక్షులు యాదగిరి రెడ్డి, డైరెక్టర్ శ్యముల్ జాన్, రాజలింగం,మహిళా సర్కిల్ సెక్రెటరీ సరిత,సత్యవతి,అన్నమయ్య ఎంక్లేవ్ కాలనీ అధ్యక్షులు ఉదయ్ కుమార్, ఉప అధ్యక్షులు కిషోర్,బి.అర్.ఎస్ సీనియర్ నాయకులు పాటి సత్యానారయణ,యాది రెడ్డి,యూసఫ్,జవిద్,భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీఓను కలిసిన మంగంపేట గ్రామస్తులు



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం మంగంపేట గ్రామస్తులు సోమవారం రెవెన్యూ డివిజనల్ అధికారి వసంతకుమారిని ఆమె కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు.గ్రామంలోని సర్వే నెంబర్ 55 లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంతో పాటు, డంపు యార్డ్ కూల్చివేతలు, అదేవిధంగా మంగంపేట గ్రామం నుంచి ఊట్ల గ్రామం వరకు లింకు రోడ్డు, పల్లె ప్రకృతి వనం ఆక్రమణలపై తక్షణమే విచారణ జరిపి తగువిధంగా చర్యలు తీసుకోవాలని అధికారిని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మంగంపేట గ్రామస్తులు నరేందర్, శ్రీకాంత్, ఆదర్శ్ , లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పన్ను బకాయిలు చెల్లించాలని డిమాండ్ నోటీసులు అందజేత



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని పన్ను బకాయి దారులకు మున్సిపల్ కమిషనర్ మంగతాయారు ఆదేశాల మేరకు అధికారులు డిమాండ్ నోటీసులు అందజేశారు. ఆర్వో శ్రీధర్ ఆధ్వర్యంలో బృందాలుగా ఏర్పడి డిమాండ్ నోటీసులను నేరుగా ఇంటి యజమానులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆర్వో శ్రీధర్ మాట్లాడుతూ... సకాలంలో ఇంటి పన్ను చెల్లింపులు చేసి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని గృహ యజమానులను కోరారు. అధికారుల బృందం ఇంటింటికి తిరుగుతూ డిమాండ్ నోటీసులు అందజేశారు. కార్యక్రమంలో బిల్ కలెక్టర్లు ప్రదీప్, రఘురాం రెడ్డి, నారాయణ, అలీ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఇంటింటి మిషన్ భగీరథ సర్వే తొందరగా పూర్తి చేయాలి

### పేట ఎంపీడీవో రఫిక్ అనీషా



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో మిషన్ భగీరథ ఇంటింటి సర్వేను తొందరగా పూర్తి చేయాలని పెద్దశంకరంపేట ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా పేర్కొన్నారు... సోమవారం పేట ఎంపీడీవో కార్యాలయంలో అధికారులు పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు... గ్రామాలలో ఇంటింటికీ మంచినీటి సరఫరా సక్రమంగా జరిగేలా చూడాలన్నారు... గ్రామాల్లో మురికి కాలువలు శుభ్రం చేయించాలని పారిశుధ్యం పాటించాలని ఆమె సూచించారు.. పంచాయతీ కార్యదర్శులు ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ గ్రామాలలో నెలకొన్న సమస్యలను తొందరగా పరిష్కరించాలని సూచించారు... ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు...

## జిన్నారం సర్వే నంబర్ 1,జంగంపేట సర్వే నెంబర్ 376 భాదిత రైతులకు న్యాయం చేయండి



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం జిన్నారం గ్రామంలో సర్వేనెంబర్ 1,జంగంపేట సర్వేనెంబర్ 376 రైతులకు తక్షణమే న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని జిన్నారం ఎంపీటీసీ కోరబోయిన లావణ్య నరేష్, జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ తో కలిసి రైతులందరూ జిన్నారం తహసిల్దార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.జిన్నారం ఎంపీటీసీ మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా రైతుల భూములు తీసుకొని ఇప్పటివరకు రైతులకు ఎలాంటి న్యాయం చేయలేదని గత ప్రభుత్వం రైతులను మభ్యపెట్టి మోసం చేసి వందల ఎకరాలు రైతుల దగ్గర నుండి తీసుకొని పెద్ద పెద్ద పరిశ్రమ యాజమాన్య కంపెనీలకు అప్పజెప్పి రైతులకు మాత్రం న్యాయం చేయకపోవడం బాధాకరమని అన్నారు. రైతుల భూములు తీసుకొని ఎకరాకు 600 గజాలు ఇస్తామని మోసం చేసి గజం స్థలం కూడా చూపియ్యకపోవడం సిగ్గుచేటని తెలిపారు ఆనాటి ప్రభుత్వ తొత్తులుగా మారి కొంతమంది నాయకులు చీకటి ఒప్పందాలు చేసుకొని రైతులను మభ్యపెట్టి మోసం చేశారని ఆరోపించారు. వ్యవసాయం మీద ఆధారపడిన జీవన ఉపాధి చేసుకునే రైతులందరూ తమ పొలాలను కోల్పోయి నానా ఇబ్బందులు పడుతున్నారని మరిన్ని రోజులు ఇలాగే ఉంటే లబ్ధిదారుల తమ భూముల్లో కెళ్ళి దున్ని సాగు చేసుకుంటారని హెచ్చరించారు.ఇప్పటికైనా రైతులందరికీ న్యాయం జరిగే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ,మండల ఉపాధ్యక్షులు రాజు గౌడ్, జిన్నారం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు యనగండ్ల నరేందర్, జిన్నారం మాజీ ఎంపీటీసీ పుట్టి భాస్కర్, నాయకులు బత్తుల మహేష్, గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

## కార్యాలయం వద్ద పెన్షనర్ల తోపులాట

### బిజెపి నాయకులు కె జె ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి చొరవతో సజావుగా పెన్షన్ అందజేత



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని పెన్షన్దారులు పెన్షన్ తీసుకునేందుకు ఒక్కసారిగా ఎగబడ్డారు.దీంతో మున్సిపల్ పాత కార్యాలయంలోని పోస్ట్ కార్యాలయం వద్ద కాస్త తోపులాట నెలకొంది.ఈ తోపులాటలో పలువురు వృద్ధులు దివ్యాంగులు ఇబ్బంది పడుతున్నారు. 1100 మంది పేన్షన్ దారులు ఒకేసారి పెన్షన్ తీసుకోవడానికి రావడంతో కాస్త ప్రతికుల వాతావరణం చోటుచేసుకుంది.విషయం తెలుసుకున్న బిజెపి నాయకులు ఆనంద్ కృష్ణారెడ్డి పెన్షన్ దారులకు మద్దతుగా నిలిచి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులతో మాట్లాడి ఓ 100 మందికి టోకెన్ల కల్పించి పెన్షన్ అందజేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఒక్కసారిగా ఎగబడడంతో పెన్షన్ తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తుతాయని అందుకు పెన్షన్ దారులు సంయమనం పాటించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పెన్షన్ దారులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ విజయశాంతి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఏకే ఫౌండేషన్ అధ్యక్షులు అబ్దుల్ ఖదీర్



మెదక్ మాజీ ఎంపీ విజయశాంతి జన్మదిన సందర్భంగా హైదరాబాద్ లో వారి నివాసంలో శాలువతో బొక్కేతో విజయశాంతి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఏకే ఫౌండేషన్ చైర్మన్ షేక్ అబ్దుల్ ఖదీర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు షేక్ అబ్దుల్ గని పీసీసీ సెక్రెటరీ, షేక్ అబ్దుల్ ఖయ్యూం.

## కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేసిన సిపి అనురాధ

సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ అవినీతి ఆరోపణలు వచ్చిన సిద్దిపేట టూ టౌన్ కానిస్టేబుల్ పి. రవీందర్ ను సస్పెండ్ చేస్తూ సోమవారం రోజున ఉత్తర్వులు జారీ చేసినట్లు పోలీస్ కమిషనర్ అనురాధ పత్రికా ప్రకటన లో తెలిపారు. పి. రవీందర్, టూ టౌన్ కానిస్టేబుల్ ఇసుక లారీలు, ట్రాక్టర్ల వద్ద డబ్బులు వసూలు చేస్తూ అవినీతికి పాల్పడుతున్నాడని ఆరోపణలు రాగా విచారణ జరిపిన తదనంతరం సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు.

# మహిళా బాధితులకు అవగాహన కల్పించిన సిపి అనురాధ



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : మహిళా పోలీస్ స్టేషన్, భరోసా సెంటర్, స్నేహిత మహిళా కౌన్సిలింగ్ వచ్చిన మహిళ బాధితులకు , నిరుద్యోగులైన మహిళలకు జీవితంపై భరోసా కల్పించే విధంగా నాబార్డ్ ద్వారా ఉచితంగా టైలరింగ్, బ్యూటీషన్, కంప్యూటర్ ఆపరేటింగ్ ఉచిత శిక్షణ గురించి 28 మంది మహిళలకు కమిషనర్ కార్యాలయంలో సోమవారం రోజున సిపి అనురాధ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిక్షణ నేర్చుకోవడానికి ముందుకు వచ్చిన మహిళలకు త్వరలో శిక్షణ ఇప్పించడానికి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. శిక్షణ సమయంలో భోజనం, మరియు వసతి సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. శిక్షణ పూర్తయిన తరువాత షాప్స్ పెట్టుకోవడానికి ఆసక్తిగల మహిళలకు, యువతులకు యూనియన్ బ్యాంక్ ద్వారా రుణాలు ఇప్పించడం జరుగుతుందని తెలిపినారు. ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి వెళ్లడము అంటేనే అభివృద్ధి అని. సెల్ఫ్ రెస్పెక్ట్ ఆత్మగౌరవము పెరుగుతుందన్నారు. శిక్షణ పూర్తయిన తర్వాత డ్రైవింగ్ స్కూల్ తో ఉపాధి పొందవచ్చని తెలిపారు. మహిళలు అన్నిటిలో ముందుండాలని అన్ని రంగాలలో రాణించాలని సూచించారు శిక్షణను క్రమం తప్పకుండా ప్రతిరోజు వచ్చి క్రమశిక్షణతో నేర్చుకోవాలని సూచించారు. మహిళలు ఎవరి కాళ్ళ మీద వారు నిలబడడానికి ఈ శిక్షణ బాగా దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, భరోసా సెంటర్ సిబ్బంది, స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ సిబ్బంది, బాధిత మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అవాకులు, చెవాకులు వాగితే శాస్తి తప్పదు



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : పదవులను పట్టుకొని ఊగులడడం, వాటి కోసం నానా తంటాలు పడడం కాంగ్రెస్ పార్టీకి అలవాటు కానీ, తెలంగాణ ఉద్యమకారులకు పదవులు కొత్తకాదు. హరిశ్ రావు ఎన్నో సార్లు ఉద్యమం కోసం ఎమ్మెల్యే, మంత్రి పదవిని గడ్డి పోచలేక్క తీసిపారేసి పోరాటం చేసిన ఘనత ఉందని మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ పాల సాయిరాం పేర్కొన్నారు. సోమవారం రోజున క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కౌన్సిలర్లు సుందర్, వడ్ల కొండా సాయి, సద్ది నాగరాజు, ఎల్లం, నాయకులు రాయుడు, దరిపల్లి శ్రీనివాస్, రజనీకాంత్, బెల్లంకొండ వెంకట్ సాయి ప్రేమ్, శ్యాం యాదవ్ లతో మాట్లాడుతూ... రుణమాఫీ మంత్రి వర్గ నిర్ణయంతో కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు చేయడం విడ్డురంగా ఉందన్నారు. రైతుల ఖాతాల్లో డబ్బులు పడే వరకు కాంగ్రెస్ మాట మీద ప్రజల్లో నమ్మకం లేదని విమర్శించారు. రుణమాఫీ ప్రకటన మీద కాంగ్రెస్ నాయకులు ఇప్పుడే రైతులకు డబ్బులు ఇచ్చినట్టు హంగామా చేస్తూ ఎగిసి పడుతున్నారని హెద్దేవా చేశారు. కనీస అవగాహన లేకుండా కాంగ్రెస్ చోటమోటా నాయకులు హరిశ్ రావును రాజీనామా చేయాలని మాట్లాడడం విడ్డురంగా ఉందన్నారు. ముందు గన్ పార్క్ వద్ద హరిశ్ రావు వేసిన సవాల్ గూర్చి కాంగ్రెస్ నాయకులు తెలుసుకోవాలని సూచించారు. రెండు లక్షల రుణమాఫీ తో పాటు ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను,13 హామీలను అమలు చేస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా అని స్పష్టంగా చేపడ్డం జరిగిందని పేర్కొన్నారు.రుణమాఫీ కి ఎలాంటి షరతులు పెట్టొద్దని, రుణమాఫీ మీద వెంటనే విధివిధానాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కేసీఆర్ బొమ్మ ఉందని ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు ఆపిన ఘనత మీకే దక్కిందని విమర్శించారు. రుణమాఫీ మీద ప్రభుత్వం స్పష్టమైన విధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వానాకాలం పంట పెట్టుబడి, నిరుద్యోగులకు భృతి ఊసే లేదన్నారు. కాంగ్రెస్ నాయకులు హరిశ్ గూర్చి అవాకులు చెవాకులు మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు. రేవంత్ రెడ్డి మేనేజ్మెంట్ కోటాలో పీసీసీ, సీఎం అయ్యారని విమర్శించారు. కమిటీల పేరిట కాలయాపన చేయడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అని, అది వారి డిఎన్ఏ లాంటిదని పేర్కొన్నారు. రాజీనామా గూర్చి మాట్లాడే ముందు నాయకులు సవాల్ లోని హామీలు అమలు చేయాలని సూచించారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరడాన్ని నిరసిస్తూ



బెజ్జంకి,సూర్యన్యూస్: బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పదవులు అనుభవించిన బాన్సువాడ,జగిత్యాల ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి,సంజయ్ మళ్ళీ బీఆర్ఎస్ పార్టీని ఆదరించి ఎమ్మెల్యేలుగా గెలిపిస్తే అటు ప్రజలకు,పార్టీకి ద్రోహం చేస్తూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని వ్యతిరేకిస్తూ సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ యువజన మండలాధ్యక్షుడు బిగుల్ల మోహన్,బీఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి,సంజయ్ ల దిష్టిబొమ్మలను దహనం చేశారు.

కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దీటి బాలనర్స్,బిగుల్ల సుదర్శన్, కొరివి తిరుపతి,ఎలుక దేవయ్య,కనగండ్ల శంకర్,శ్రీను, లింగాలబాబు,మధు,బాబు మియా,నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ అభినందన సభ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



కల్హేర్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్ మండల్ గ్రామ కేంద్రంలోని ఉన్నత పాఠశాలలోని స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు బచ శ్రీనివాస్ ఉద్యోగ విరమణ అభినందన సభ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు గుండు లక్ష్మణ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బొజి రెడ్డి పార్టీ మండల అధ్యక్షుడు పోచయ్య తుకారాం కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు





# నవగ్రహ ప్రతిష్టపన్న వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణాఖేడ్ నియోజికవర్గం నారాయణాఖేడ్ మండలం చప్తా.కే గ్రామంలో హనుమాన్ మందిరం ఆవరణలో లో గాల నవగ్రహ ప్రతిష్టపన్న వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించి నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని ఆ భగవంతుని కోరుకున్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట ఎన్ఎస్యుఏ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి దత్తిరెడ్డి ప్రజలు కార్యకర్తలు నాయకులు తదితరులు కలరు.



# ముగ్గురు ఉద్యోగులకు మెమోలు జారీ చేసిన ఆలయ ఈ ఓ బాలాజీ

- ఒకరిపై ఒకరి ఆరోపణలతో బయటికి పొక్కుతున్న అవినీతి.
- మల్లన్న ఆలయ ఉద్యోగుల మధ్య బహాబహి.
- ఆలయ పవిత్రతకు భంగం కలుగజేస్తున్న ఉద్యోగులు.



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా పరిధిలోని కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయ ఉద్యోగులు ఆదివారం ఈవో సమక్షంలో బహాబహికి దిగారు. ఆలయంలో జరుగుతున్న అవినీతి విషయాలు బయటకి పొక్కడానికి నువ్వే కారణం అంటూ ఒకరిపై ఒకరు ఆరోపణలు దిగడమే కాకుండా ఒక దశలో బూతులు తిట్టుకుంటూ కుర్చీలు లేపి కొట్టుకున్నారు. ఆలయంలో జరుగుతున్న వివాదాలు కమిషనర్ కార్యాలయానికి అందిన ఫిర్యాదులతో ఆలయ ప్రతిష్టకు భంగం కలుగుతుందని ఈవో బాలాజీ శర్మ తన కార్యాలయంలో ఆదివారం ఏఈఓ గంగ శ్రీనివాస్, ఏ ఈ బి అంజయ్య, ప్లంబర్ విజయ్ కుమార్ తో కలిసి చర్చించాడు. ఈ సందర్భంగా ఆలయంలో అంతర్గత విషయాలు బయటకు తెలవకుండా ఫిర్యాదులు చేసుకోకుండా ఎవరి విధులు వారు సక్రమంగా నిర్వర్తించాలంటూ ఈవో సూచించే సమయంలో ఏఈఓ గంగ శ్రీనివాస్, ఏఈ అంజయ్య మధ్య మాట మాటా పెరిగింది. అంతటితో ఆగిపోకుండా తీవ్ర వాగ్వాదానికి దిగి కొట్టుకున్నారు. గొడవతో పరిస్థితి చేయి జారిపోవడానికి గమనించి ఈవో బాలాజీ శర్మ అడ్డుపడి వారిని మందలించారు. ఏఈఓ గంగ శ్రీనివాస్, ప్లంబర్ విజయ్ కుమార్ కలిసి ఏ ఈ అంజయ్యకు క్షమాపణ చెప్పడంతో బయటకు వెళ్లిపోయాడు. దీంతో గొడవ సద్దుమణిగింది. కాగా గతంలో ఎన్నడూ లేని విధంగా ఈవో సమక్షంలో ఆలయ అధికారులు గొడవ పడటం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఈ విషయంపై ఈవో బాలాజీ స్పందించి గంగా శ్రీనివాస్, అంజయ్య, విజయ్ కుమార్ లకు మెమోలు జారీ చేశారు. ఈ విషయంపై ఆలయ ఎలక్ట్రికల్ విభాగం ఏఈ అంజయ్య స్థానిక కొమురవెల్లి పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగ్ర వాల్



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లాలో టీజీపీఎస్సీ హస్టల్ వెల్ఫేర్ పరీక్ష సెంటర్ క్షేత్రస్థాయిలో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ జిల్లా కేంద్రంలోని సెషన్ లో వెరిటస్ ఆండ్ విర్టస్ ఇంజనీరింగ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సెంటర్ , ఇందూరు కళాశాలలో ఏర్పాటుచేసిన పరీక్ష సెంటర్లను సోమవారం రోజున పరిశీలించారు. సెంటర్లలో సూపర్ వైజర్ రూం సిసి కెమెరా ఫూటేజ్ టివి పరిశీలించారు. అభ్యర్థుల హజరు శాతం వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రం చుట్టూ 144 సెక్షన్ నమోదు చేయాలని పోలీసు అధికారులకు ఆదేశించారు.ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా చూడాలని ఫ్లయింగ్ స్కార్డ్లు అధికారులకు తెలిపారు. జిల్లాలో రెండు సెషన్లలో రెండు సెంటర్లు ఈ రోజు పరీక్ష కి అలర్ట్ అయిున అభ్యర్థులు 510 మందికి గాను 378 హాజరైయ్యారు, 132 గైర్హాజరయ్యారని ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం సెషన్ లో పరీక్ష 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఉంటుందని ఉదయం 8:30 గంటల నుండి 9:30 గంటల వరకు మాత్రమే పరీక్ష కేంద్రం గేట్ నుండి అభ్యర్థులను లోపలికి అనుమతిస్తారని, మధ్యాహ్నం సెక్షన్ ఎగ్జామ్ 2:30 గంటలనుండి నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని అభ్యర్థులను మధ్యాహ్నం 1 నుండి 2 గంటల వరకు మాత్రమే పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారని తెలిపారు. అభ్యర్థుల తమ వెంట ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురాకూడదని అదేవిధంగా మెహేంది, ఇంక్, టాటూస్ లాంటివి వేసుకోవద్దని తెలిపారు. పరీక్షలో స్క్రైబ్స్ సహాయం తీసుకునే దివ్యాంగ అభ్యర్థులు తమ వెంట సదరం సర్టిఫికెట్ / అపెండెక్స్ నీ పరీక్ష కేంద్రం చీఫ్ సూపర్డెంట్ కు పరీక్ష రోజు అందజేయాలని ఆ ప్రకటన లో తెలిపారు.

# సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ పుష్ప నగేష్



రామచంద్రపురం మేజర్ న్యూస్ : రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ ఆవరణంలో సుమారు 40.00 లక్షల సీసీ రోడ్ పనులకు స్థానికులతో కలిసి శంకుస్థాపన చెయ్యడం జరిగింది.సండే మార్కెట్ లో నీరు ఆగకుండా పైప్ లైన్ వెయ్యాలి నూతన సీసీ రోడ్ లో ఉన్న మ్యాంహోల్ లో కలపాలి అని కాంట్రాక్టర్ కు కార్పొరేటర్ తెలిపారు.వారితో మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య,ఏఈ ప్రభు,తొంట నర్సింహా, సత్యనారాయణ, నాగరాజు, ఒగ్గు మాణిక్యం, మల్లేష్, మల్లికార్జున్, వసీమ్, బైకాన్ సాయిలు, బైకాన్ నవీన్, రవి, భూషణం, బిట్టు తదితరులు.



# ప్రజావాణికి అనూహ్య స్పందన



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ ఆద్వర్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం రోజున నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి తమ సమస్యలు పరిష్కరించుకొవడానికి అర్జీదారులు ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కి అర్జి పెట్టుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి అనేది గొప్ప కార్యక్రమం. సామాన్యులకు అందుబాటులో ఉండి తమ సమస్యలను విన్నవించుకుని పరిష్కరించుకొవడానికి ఓక చక్కని వేదిక ఈ ప్రజావాణి. సమస్యలు పట్టుకుని ఎంతో నమ్మకం తో కార్యాలయం కి వచ్చిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేసే విధంగా పని చేయ్యాలని జిల్లా అధికారులకు తెలిపారు. భూ సంబంధిత, రెండు పడక గదుల ఇళ్ళు, ఆసరా పింఛన్లు ఇతరత్రా మొత్తం కలిపి 71 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదన కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి, డిఆర్ఓ నాగరాజమ్మ, డిఆర్డిఏ పిడి జయదేవ్ ఆర్య, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# చిన్న వర్షానికే రోడ్డు బురదమయం

## -అసంపూర్తిగా రోడ్డు నిర్మాణ పనులు
## -ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



బెజ్జంకిసూర్యన్యూస్: బేగంపేట నుండి మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రోడ్డు ఇటీవల కురిసిన చిన్నపాటి వర్షానికే గూడెం కల్వర్టు సమీపంలో నీరు నిలిచి బురదమయంగా తయారైంది. వాహనదారులు,బాటసారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.సంబంధిత గుత్తేదారు రోడ్డు నిర్మాణ పనులను అసంపూర్తిగా వదిలేయడం వల్లే ఇలాంటి పరిస్థితిని ఎదుర్కోవాల్సి వస్తుందని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు గుత్తేదారుపై చర్యలు చేపట్టి అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తియ్యేలా చోరవ చూపాలని వాహనదారులు విజ్ఞప్తి చేశారు.

# కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడండి

## కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ





కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రభుత్వ భూములకు రక్షణ కరువవుతుందని, ఖాళీ స్థలం కనబడితే చాలు కబ్జా చేస్తున్నారని కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడాలని కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ కోరారు. సోమవారం భగత్ సింగ్ నగర్ సీనియర్ నాయకులతో కలిసి గాజులరామారం జిహెచ్ఎంసి కార్యాలయంలో కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ ధర్నా చేసారు. తక్షణమే పనులను నిలిపివేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ 128 చింతల్ డివిజన్ భగత్ సింగ్ లో గల సర్వే నెంబర్ 155 ప్రభుత్వ స్థలములో గతంలో సర్వే చేసిన ప్రకారం 3500 గజాలు దాని ప్రకారం 26 లక్షలు నిధులు మంజూరు చేయించాము కానీ ఇప్పుడు 1200 గజాలు తక్కువ చేసి కాంపౌండ్ వాల్ కడుతున్నారు. ఏ ప్రకారం కడుతున్నారని డిప్యూటీ కమిషనర్ ని ప్రశ్నించగా.. దానికి వారు స్కేచ్ మాప్ చూపించారు కాని దానిలో ఎలాంటి కొలతలు లేవు, రెవెన్యూ వారి స్టాంప్ లేవు కానీ మీరు ఎలా కడుతున్నారని అడిగినట్లు తెలిపారు. 2018 లో సర్వే చేసినప్పుడు 3500 గజాలు వుంది కానీ ఇప్పుడు సర్వే ఎలా మారింది. కానీ ఇప్పుడు ఎందుకు మారుతుంది. ఈ స్థలాన్ని స్కూల్ గాని హాస్పిటల్ కు గాని కేటాయించాలని, ఎట్టి పరిస్థితిలో ఆ స్థలాన్ని కాపాడుతామని అన్నారు

# అధికారులతో కలిసి కాలనీలలో పర్యటించిన కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఇటీవల కురుస్తున్న వర్షాల మూలంగా తలెత్తుతున్న సమస్యలను ఎప్పటికపుడు పరిష్కరించే విధంగా కృషి చేయాలని కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి సూచించారు. వర్షాల కారణంగా ఉత్పన్నమవుతున్న సమస్యలను తెలుసుకునేందుకు సోమవారం కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి జలమండలి జిఎం, సిబ్బందితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్, ప్రశాంతినగర్, ఎఫ్‌సిఐ కాలనీ, జహంగీర్‌నగర్ కాలనీలలో సిసి రోడ్లపై నిలుస్తున్న వర్షపు నీటితో పాటు కాలనీలలో పొంగుతున్న డ్రైనేజీలను పరిశీలించారు. వెంకటరమణ కాలనీలో పొంగుతున్న డ్రైనేజీని పరిశీలించారు. కాలనీలో ఉత్పన్నమవుతున్న సమస్యలను ఎప్పటికపుడు పరిష్కరించాలని ఈ సందర్భంగా కార్పోరేటర్ అధికారులకు తెలిపారు.



# మంగళం గ్లోబల్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ ఎడిబుల్ ఆయిల్ రిఫైనరీ ప్యాకేజింగ్ యూనిట్ కోనుగోలుకు ఒప్పందం

mangalam
Trusted Services Since 1942

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఆముదం, మస్టర్డ్ ఆయిల్, సోయాబీన్ ఆయిల్ మరియు వాటి ఉత్పన్నాల యొక్క ప్రముఖ ప్రాసెసర్ అయిన మంగళం గ్లోబల్ ఎంటర్ప్రైజ్ లిమిటెడ్, శ్రీ గురుకృపా నుండి ప్లాంట్ మెషినరీ మరియు భవనాలను కొనుగోలు చేయడానికి జూన్ 18, 2024న ఒప్పందం కుదుర్చుకుంది. గుజరాత్లోని జోటానా, మెహసానా వద్ద 19833 చదరపు గజాల విస్తీర్ణంలో చమురు మరియు ఆహారాలు మరియు భూములు. పేర్కొన్న ఆస్తుల కొనుగోలు, అనగా. రూ 10.87 కోట్లు – సుమారుగా సామర్థ్యం కలిగిన ఎడిబుల్ ఆయిల్ రిఫైనరీ ప్యాకింగ్ యూనిట్. రోజుకు 200 మెట్రిక్ టన్నులు, రోజుకు 20 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఆయిల్ సీడ్ క్రషింగ్ ప్లాంట్. మెహ్సానా ప్లాంట్ను కొనుగోలు చేయడం వల్ల సంపాదన పెరుగుతుందనీ, అంతే కాకుండా అదే వాల్యూమ్లను పెంచుతుందనీ మరియు మార్జిన్లను మెరుగుపరచడంలో సహాయపడుతుందన్నారు. మంగళం గ్లోబల్ ఎంటర్ప్రైజ్ లిమిటెడ్ గుజరాత్ మరియు రాజస్థాన్ల నుండి గ్రూప్ మంగళం యొక్క వ్యవసాయ సులువుగా ఉంది, ఆముదం, ఆవాల నూనె, సోయాబీన్ నూనె మరియు వాటి ఉత్పన్నాలు, అలాగే గోధుమలు, బియ్యం మరియు పత్తి జిన్నింగ్లను ఉత్పత్తి చేస్తుంది. కంపెనీకి చమురు తయారీ సౌకర్యాలు మరియు ధాన్యం ప్రాసెసింగ్ రాజస్థాన్లోని బుంది, గుజరాత్లోని బావ్లా కపద్వాంజ్లో ఉన్నాయి, ఇవి ప్రపంచవ్యాప్తంగా ఉన్న వినియోగదారులకు నూనెలను సరఫరా చేస్తాయి. ఆయిల్ ప్రాసెసింగ్ ప్లాంట్లను వ్యూహాత్మకంగా కొనుగోలు చేయడం ద్వారా వెనుకబడిన ఇంటిగ్రేటింగ్ కారణంగా కంపెనీ అమ్మకాలు మరియు లాభాల మార్జిన్ గత రెండు సంవత్సరాలలో గణనీయమైన మెరుగుదలను చవిచూసింది.

# అత్యుత్తమ కంపెనీలలో ఒకటిగా ఎస్‌పీ గ్లోబల్ ఇండియా

హైదరాబాద్, మేజర్ న్యూస్; గ్రేట్ ప్లేస్ టు వర్క్ ఇన్‌స్టిట్యూట్ ప్రకారం.. ఎస్‌పీ గ్లోబల్ ఇండియా 2024లో పని చేయడానికి భారతదేశపు వంద అత్యుత్తమ కంపెనీలలో 47వ స్థానంలో నిలిచింది. ఈ అచీవ్‌మెంట్ కంపెనీ టాప్ 100లో నాలుగో సంవత్సరం, దేశంలోని ప్రముఖ కంపెనీలలో టాప్ 50లో వరుసగా రెండో సంవత్సరంగా ఈ ఘనత సాధించింది. ఈ సందర్భంగా ఎస్‌పీ గ్లోబల్ ఇండియా ఆపరేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్, నీలం పటేల్ మాట్లాడుతూ 2024లో పని చేయడానికి భారతదేశపు అగ్రశ్రేణి కంపెనీలలో ఒకటిగా ర్యాంక్ పొందడం సంతోషంగా ఉందన్నారు. టాప్ 50లో ఈ గౌరవప్రదమైన గుర్తింపు ఒక నిదర్శనమన్నారు. 'పీపుల్ ఫస్ట్' ఫిలాసఫీ దాని ప్రజల శ్రేయస్సు, అభివృాఎద్ధిని నిర్ధారిస్తూ, శ్రద్ధ, సానుభూతితో ప్రజలను నడిపించడంపై బలమైన దృాఎష్టిని కలిగి ఉందన్నారు. ఈ సందర్భంగా భారతదేశం, ఏపీఏసీ,ఎస్‌పీ గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్, ప్రాంతీయ పీపుల్ లీడ్ తనూజ్ గుప్తా మాట్లాడుతూ ఎస్‌పీ గ్లోబల్లో గ్రేట్ ప్లేస్ టు వర్క్ నుంచి వరుసగా నాలుగో సంవత్సరం ఈ గుర్తింపును పొందడం గౌరవంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ గుర్తింపు మా మిషన్‌పై దృాఎష్టి కేంద్రీకరించడానికి ప్రజల శ్రేయస్సు, అభివృాఎద్ధికి ప్రాధాన్యతనిస్తూ పని చేయడానికి భారతదేశపు అత్యుత్తమ కంపెనీలలో ఒకటిగా గుర్తింపు మమ్మల్ని ప్రేరేపిస్తుందని పేర్కొన్నారు. ఎస్‌పీ గ్లోబల్ ఇండియా అహ్మదాబాద్, హైదరాబాద్, గురుగ్రామ్, బెంగళూరు, ముంబయి, నోయిడా, ఇండోర్‌లలో 14,000 మంది వ్యక్తులను కలిగి ఉందని తెలిపారు.

# వికాస్ లైఫ్‌కేర్ లిమిటెడ్ కొనుగోలు కోసం కన్సార్టియం యొక్క ప్లాన్ సపోర్ట్ అగ్రిమెంట్

VIKAS
LIFECARE
LIMITED

సోమాజిగూడ/మేజర్ న్యూస్: వికాస్ లైఫ్కేర్ లిమిటెడ్ ఈ . బి.ఎక్స్ ఈక్విటీ 100% కొనుగోలు కోసం స్టాకింగ్ హార్స్ బిడ్డర్గా వికాస్ లైఫ్కేర్ లిమిటెడ్తో సహా ది కన్సార్టియం సమర్పించిన ప్లాన్ సపోర్ట్ అగ్రిమెంట్ను ప్రకటించింది. ), ఈ .బి.ఎక్స్ యొక్క స్వతంత్ర డైరెక్టర్లచే ఆమోదించబడింది. ఐఎన్ సి. కన్సార్టియం ఎరాయా లైఫ్స్పేస్ లిమిటెడ్ నేతృాఎత్వంలో ఉంది. స్టాకింగ్ హార్స్ ప్లాన్ సపోర్ట్ అగ్రిమెంట్కు అనుగుణంగా, ప్రక్రియను కొనసాగించడానికి అవసరమైన 5% నగదు డిపాజిట్ను కూడా కన్సార్టియం పంపింది. ఈ.బి.ఎక్స్ యొక్క బిడ్డర్లు మరియు ప్రధాన వాటాదారుల మధ్య చర్చలు జరిపిన పునర్వ్యవస్థీకరణ ప్రణాళిక ద్వారా సముపార్జన అమలు చేయబడుతుంది. అధ్యాయం 11 నిబంధనల ప్రకారం ఇంక్. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా దివాలా కోడ్ యొక్క నిబంధనలకు అనుగుణంగా ప్లాన్ దివాలా కోర్టు ఆమోదానికి లోబడి ఉంటుంది.

## ఇంటర్ ఫలితాల్లో విజయ దుధుంబి మోగించిన మాస్టర్ విద్యార్థులు









జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఇటీవల జరిగిన ఇంటర్ అడ్వాన్స్ డ్ పరీక్షల్లో యూసఫ్ గూడ చెక్ పోస్ట్ సమీపం లో ఉన్న మాస్టర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబర్చారు. సోమవారం విడుదలైన ఫలితాల్లో అన్ని విభాగాల్లో తమ సత్తా చాటారు. ఎంపీసీ లో సయ్యద్ షాలిమా 467, వై.రోజిమేరి 466, డి.సతిష్ రెడ్డి 465, కె.రాజు 465, మాస్కన్ బేగం 464 మార్కులు సాధించగా బైపీసీ లో మహ్మద్ అబ్దుల్ రహీం 437, సిహెచ్ భవ్య 428, ఎంఈసి లో షహీన్ బేగం 494,శ్రావ్య యాదవ్, దుర్గా భవానీ 493, బిఆర్ నూతన్ 492, సిఈసి లో రిషి 493, ఎన్.నిర్రత, సమ్రిన్ బేగం, అబ్నా బేగం 492, షాజీయ కటన్ 491 మార్కులతో విజయ దుధుంబి మోగించారు.కళాశాల డైరెక్టర్ విద్యార్థులకు సన్మానం చేశారు. తమ కళాశాలలో గత 11 ఏళ్లనుంచి మాస్యర్ విద్తార్థులు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని పేర్కొన్నారు.

## జూన్ 26న రాష్ట్రవ్యాప్త పాఠశాలల బంద్ పిలుపు ఇచ్చిన ఏబీవీపీ



నిజాంపేట్ మేజర్ న్యూస్ : జూన్ 26న రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్ విజయవంతం చేయాలని ఏబీవీపీ మేడ్చల్ జిల్లా కన్వీనర్ రెగోడ్ నగేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యలో నెలకొన్న సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపు మేరుకు జూన్ 26న రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు బంద్ పిలుపునివ్వడం జరిగిందని, అన్ని పాఠశాలల యజమాన్యాలు బందులో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్టంలో కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థల్లో జరుగుతున్నటువంటి అక్రమ ఫీజుల దోపిడికి అడ్డు అదుపు లేకుండా పోతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుందాం అంటే విద్యార్థులకు మౌలిక వసతులు లేవన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో ఫీజులను అరికట్టి ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని కోరారు.

# సన్మానం



పౌర గ్రంథాలయాల సంచాలకులుగా అదనపు బా ధ్యతలు తీసుకున్న సందర్భంగా సిటీ సెంట్రల్ లైబ్రరీ లో హైదరాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ సిబ్బంది ఆత్మీయంగా సత్కరించారు.
**:ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# పురస్కారం



ప్రముఖ కవయిత్రి రావూరి వనజకు ప్రమీలా శక్తి పీఠం విశిష్ట సాహితీ పురస్కారాన్ని సంస్థ వ్యవస్థాపకులు ప్రొ. మసన చెన్నప్ప ప్రధానం చేశారు.:**ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# నిబంధనలు పాటించని కృష్ణవేణి పాఠశాల పై చర్యలు తీసుకోవాలి

## పాఠశాల ముందు ధర్నా, ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ దత్తు రెడ్డి

పటాన్ చెరు మేజర్ న్యూస్ ; నిబంధనలు పాటించని కృష్ణవేణి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ దత్తు రెడ్డి విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు. పటేల్ గూడా లోని కృష్ణవేణి పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలు విక్రయిస్తున్నారని పాఠశాల ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం






మండల విద్యాధికారి దృష్టికి తీసుకెళ్లడంతో మండల విద్యాశాఖ సిఆర్పి సంతోషి పాఠశాలకు వచ్చి తనిఖీ చేశారు. పాఠశాలలో అక్రమంగా పాఠ్యపుస్తకాలు అమ్ముతున్నారనిగుర్తించారు. మండల విద్యాధికారికి తెలియజేయడంతో మండల విద్యాధికారి జిల్లా విద్యాధికారికి పంపిస్తామని తెలియజేశారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ దత్తు రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో స్టేషనరీ, సాక్షులు,పుస్తకాలు,టై,బెల్టులు అమ్మడం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాల యాజమాన్యం తమకు మా అసోసియేషన్ నుండి పిలుపు ఉంది మా ఇష్టానుసారంగా అమ్ముతామని ఏం చేసుకుంటారో చేసుకోండని దురుసుగా ప్రవర్తించిన ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు అశోక్,ఇసాక్,ప్రవీణ్, మాణిక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ప్రభుత్వ

## క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు అవకాశం




మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; సోమవారం కలెక్టర్ ఛాంబర్ లోనీ సమావేశ మందిరంలో హాకింపేట, కరీంనగర్, ఆదిలాబాద్ క్రీడా పాఠశాలల్లో ప్రవేశాల వాల్ పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు 28వ తేదీన జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ అవుట్డోర్ స్టేడియంలో జిల్లా స్థాయిలో ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ తెలిపారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్ లోనీ సమావేశ మందిరంలో తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలల్లో 4వ తరగతి ప్రవేశానికి విద్యార్థిని, విద్యార్థుల ఎంపిక వాల్ పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 28వ తేదీన జిల్లా స్థాయిలో నిర్వహించనున్న ఎంపికకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా క్రీడల అధికారినీ ఆదేశించారు. ఇతర వివరాలకు 9347344440,9493594388 నంబర్లను సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి నాగరాజు,శ్రీనివాస్,మాధవరెడ్డి,దేవేందర్ రెడ్డి,లుతదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి, దరఖాస్తులను ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలి

**కలెక్టరేట్ లో శానిటేషన్, కార్యాలయాల నిర్వహణ బాగుండాలి.**
**ప్రజావాణిలో 75 అర్జీలు... జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : ప్రజావాణి, కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును త్వరితగతిన పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులకు ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన 75 మంది దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి లో అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని తెలిపారు.కలెక్టరేట్ లో , పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా నిర్వహణ చేయాలనీ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం ప్రభుత్వ కార్యాలయ లలో ఖచ్చితంగా అమలు చేయాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 75 అర్జీలకు గాను ధరణి, రెవిన్యూ శాఖ కు సంబంధించినవి, 40, రాగా, పెన్షన్ , పంచాయతీ రాజ్, శిశు సంక్షేమ శాఖ, ఇతర శాఖలకు సంబంధించినవి 35 వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు, చంద్రశేఖర్జి, మాధురి, జిల్లా రెవెన్యూ అధికారి పద్మజా రాణి, సంబంధిత జిల్లా అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఏర్పాటు చేయనున్న ప్రభుత్వ వైద్య కళాశాల, ఆసుపత్రి నీ తనిఖీ చేసిన జాతీయ వైద్య కమిషన్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; స్థానిక మెదక్ పట్టణం లోని పిల్లకొట్యల్ లో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల, ఆసుపత్రి నీ జాతీయ వైద్య కమిషన్ సభ్యులు పరిశీలించి, తనిఖి చేశారు. కళాశాల, ఆసుపత్రి నిబంధనలు పాటించలని,బోధన,నియమాలను పాటిస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ రాకుండా చూడాలని కమిషన్ సభ్యులు సూచించారు. కమిషన్ వైద్య అర్హతల గుర్తింపును , వైద్య పాఠశాలలకు అక్రిడిటేషన్ , వైద్య అభ్యాసకులకు రిజిస్ట్రేషన్ వైద్య అభ్యాసాన్ని పర్యవేక్షణ ,వైద్య మౌలిక సదుపాయాలను పరిశీలించారు. 2024-25 సంవత్సరానికి సంబంధించిన ప్రతిష్టాత్మక ప్రణాళిక, చేసుకోవాలని కోరారు.కమిషన్ సభ్యులు డా:దాస్, డా:కుశ్నూర్ షేఖ్, డా:సుష్మా కుషాల్ కటారియా ,కలెక్టర్ రాహుల్ రాజ్, ప్రిన్సిపల్ డా:రవీందర్ కుమార్, కృష్ణారెడ్డి , డా: చంద్ర శేఖర్, ఏ ఈ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాగా చదవాలి.. ఉన్నతంగా ఎదగాలి

## కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ఘనంగా ప్రారంభమైన శ్రీ వాగ్దేవి హై స్కూల్

జిన్నారం మేజర్ న్యూస్:విద్యార్థి దశ నుంచే బాగా చదివి ఉన్నతంగా ఎదగాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ఆకాంక్షించారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని మల్లన్న బస్తిలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ వాగ్దేవి హై స్కూల్'ను కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ... విద్యార్థి దశనుంచే లక్ష్యాలను నిర్దేశించుకుని బాగా చదివి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. పేద విద్యార్థులకు పాఠశాల యజమాన్యం తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని సూచించారు. విద్యాసంస్థను ఏర్పాటు చేసిన చైర్మన్ ఉదయభాస్కర్ రెడ్డి ని చంద్రారెడ్డి అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల యజమాన్యం కౌన్సిలర్ దంపతులను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి , రమణారెడ్డి , ఉపాధ్యాయులు వెంకట్ రావు ,స్లోక ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ హరికృష్ణ రెడ్డి , ప్రభు కుమార్ , శ్రీనివాస్ రావు , జావీద్ , నాగబాబు , ఉమామహేశ్వర్ , సింహాచలం , పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



